## కవిత

# సమస్య

సమస్య వస్తే
అంత బెంబేలు పడతావుగాని
నిజానికి సమస్యే
గీటురాయిలా
నీలోని నిఖార్సయిన నిన్ను
బయటకితీసేది!
అసంకల్పితంగా వచ్చేవికొన్నయితే
కోరితెచ్చుకునేవి కొన్ని
అసలు..జీవితంలో
అణువణువునా..అడుగడుగునా
సమస్యల పాకుడురాళ్ళు వుంటాయి
జారి పడుతుంటాం
మళ్ళీ ధైర్యాన్ని కూడగట్టుకుని
ముందుకడుగేస్తాం
ఎంత అనుభవమొచ్చినా
కొత్త సమస్యల ముందు పిపీలికాలమే!
కాలం కొన్ని సమస్యలని సమసి పోయేలాచేసినా
అది తాత్కాలికమే
ఎన్నో సమస్యలు ఉదయిస్తాయి
అస్తమిస్తాయి
మనం మాత్రం తుఫాను తాకిడికి
నిలదొక్కుకునే గడ్డిపోచపాటి
మనోబలంతో ప్రతిఘటిస్తే చాలు
సంపూర్ణ జీవితం గడిపిన
తృప్తి మనదవుతుంది.

**- ప్రతాప వెంకట సుబ్బారాయుడు**

"ఈ కవిత నా సొంతం..అనుసరణ కాని..అనుకరణ కాని కాదు..ప్రసారం కాలేదు"

చిరునామా:

ఫ్లాట్ నం:B-40

రోడ్ నం:4

జె జె నగర్

సైనిక్ పురిపోస్ట్

సికింద్రాబాద్

500 094
సెల్: 9393981918